# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

# విశాఖపట్నం కేంద్రం

# జాతీయ వార్తలు

తేదీ: 10-03-2025 సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

## ముఖ్యాంశాలు

- నూతన జాతీయ విద్యా విధానం విద్యార్థులలో సృజనాత్మకతను పెంచే విధంగా వుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.
- పార్లమెంటు రెండవ దశ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి.
- భారత రైల్వేలను బలోపేతం చేయడానికి రైల్వే సవరణ చట్టాన్ని తీసుకువచ్చామని రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.
- రహదారుల అనుసందానాన్నిమెరుగుపరచడం ద్వారా వస్తూత్పత్తి ఖర్చులను తగ్గించవచ్చని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు.

==============================

విద్యా వ్యవస్థలో గణనీయమైన మార్పులు తీసుకురావడానికి జాతీయ విద్యా విధానం 2020ని అమలు చేస్తున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. హర్యాలోని హిసార్ గురు జంభేశ్వర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ఈరోజు పాల్గొని ప్రసంగించారు. నూతన జాతీయ విద్యా విధానం విద్యార్థులలో సృజనాత్మకతను పెంచే విధంగా ఉందని, మెరుగైన ఉపాధి అవకాశాలను అందిస్తుందని రాష్ట్రపతి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, పట్టాలు పతకాలు పొందిన విద్యార్థులను అభినందించారు. పిహెచ్‌డి పట్టా పొందుతున్న వారిలో మహిళల సంఖ్య 60 శాతానికి పైగా ఉండటం పట్ల రాష్ట్రపతి సంతోషం వ్యక్తం చేశారు. హర్యానాలోనే కాకుండా దేశ అభివృద్ధిలో మహిళలకు ప్రాధాన్యత పెరుగుతుందనడానికి ఇదే నిదర్శనమని ద్రౌపది ముర్ము పేర్కొంటూ....

(వాయిస్ 40 సెకన్లు)

==============================

పార్లమెంటు రెండవ దశ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. తొలి రోజు పార్లమెంటు ఉభయ సభల్లో గందరగోళ వాతావరణం నెలకొంది. తమిళనాడులో జాతీయ విద్యా విధానం అమలుపై కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యలపై డిఎంకె, కాంగ్రెస్ పార్టీ ల నిరసనల నేపథ్యంలో లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటల వరకు

వాయిదా పడింది. అంతకు ముందు ఉదయం లోక్ సభ సమావేశమైనప్పుడు, డిఎంకె ఎంపి టి సుమతి ప్రశ్నోత్తరాల సమయంలో, తమిళనాడుకు కేంద్ర ప్రాయోజిత పథకానికి సంబంధించిన నిధులను విడుదల చేయలేదనే అంశాన్ని లేవనెత్తారు. దీనికి ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ... పిఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎం శ్రీ) పథకానికి సంబందించి కేంద్ర ప్రభుత్వంతో ఎంఒయుపై సంతకం చేయడానికి డిఎంకె అంగీకరించిందని, కానీ తరువాత వెనక్కి తీసుకుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ సైతం నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) 2020ని అమలు చేయడానికి ఎంఒయులపై సంతకం చేశాయని గుర్తు చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ తిరిగి సమావేశమైనప్పుడు, డిఎంకె ఎంపి కనిమొళి మాట్లాడుతూ... తమిళనాడు ప్రభుత్వానికి నూతన జాతీయ విద్యా విధానంతో సమస్య ఉందని, డిఎంకె పార్టీ త్రిభాషా విధానాన్ని అంగీకరించదని స్పష్టం చేశారు.

==============================

రాజ్యసభలో సైతం విపక్షాల అనోదళనలతో ఈరోజు గందరగోళ వాతావరణం నెలకొంది. ఉదయం సభ సమావేశమైనప్పుడు, దక్షిణాది రాష్ట్రాల్లోని పార్లమెంట్ నియోజకవర్గాల కుదింపు అంశంతో పాటూ నకిలీ ఓటరు ఐడి నంబర్ల జారీ మొదలగు ఇతర అంశాలపై ప్రతిపక్ష పార్టీలు ఇచ్చిన వాయిదా నోటీసులను రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ తిరస్కరించారు. నకిలీ ఓటరు ఐడి నంబర్ల జారీపై కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె ఇతర పార్టీల సభ్యులు నినాదాలు చేశారు. అనంతరం ఈ అంశంపై సభ నుంచి వాకౌట్ చేశారు.

==============================

భారత రైల్వేలను బలోపేతం చేయడానికి రైల్వే సవరణ చట్టాన్ని తీసుకువచ్చామని రైల్వే శాఖా మంత్రి అశ్వని వైష్ణవ్ పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఈరోజు రాజ్యసభలో రైల్వే సవరణ బిల్లు (2024)కి ఆమోదం లభించింది. అనంతరం జరిగిన చర్చలో అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ... మౌలిక సదుపాయాల ఆధునీకరణ, సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడంతో పాటు మెరుగైన భద్రతపై దృష్టి సారించి భారత రైల్వేలో సంస్కరణలు చేపడుతున్నామని ఆయన పేర్కొంటూ...

(వాయిస్ 40 సెకన్లు)

==============================

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు రెండు రోజుల పర్యటన నిమిత్తం మారిషస్ చేరుకుంటారు. మారిషస్ జాతీయ దినోత్సవం సందర్భంగా జరిగే వేడుకలకు ప్రధానమంత్రి ముఖ్య అతిథిగా హాజరవుతారు. 1968 మార్చి 12న మారిషస్ బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది.

విరామం

==============================

రహదారుల అనుసందానాన్ని మెరుగుపరచడం ద్వారా వస్తూత్పత్తి ఖర్చులను తగ్గించవచ్చని కేంద్ర రోడ్డు, రవాణా రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. తద్వారా పరిశ్రమతో పాటూ వినియోగదారులకీ ప్రయోజనం చేకూరుతుందన్నారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన ఒక కార్యక్రమంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ముఖ్యంగా ఇటువంటి పురోగతి నుండి ప్రయోజనం పొందుతాయన్నారు. ఉత్పత్తి ఖర్చులను తగ్గించడంతో పాట.. నాణ్యతను పెంచడంపై దృష్టి పెట్టాలని నితిన్ గడ్కరీ పరిశ్రమలకు పిలుపునిచ్చారు.

==============================

“జల్ జీవన్ మిషన్” కార్యక్రమం ద్వారా 80 శాతం కంటే ఎక్కువ గ్రామీణ కుటుంబాలకు కుళాయి నీరు అందుతోందని కేంద్ర జల్ శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ పేర్కొన్నారు. రాజ్యసభలో ఈరోజు ఒక ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వక సమాధానమిస్తూ... 2019లో కేవలం 16 శాతం గ్రామీణ కుటుంబాలకు మాత్రమే కుళాయి నీటి కనెక్షన్లు ఉన్నాయని తెలిపారు.

==============================

మధ్యప్రదేశ్‌లోని సిద్ధి జిల్లాలో ఈరోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో 8 మంది మరణించగా మరో 13 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. కొత్వాలి పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతుల్లో ఐదుగురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. గాయపడిన వారందరినీ సిద్ధి జిల్లా ఆసుపత్రిలో చేర్చగా, తీవ్రంగా గాయపడిన వారిని తదుపరి చికిత్స కోసం రేవా వైద్య కళాశాలకు తరలించారు. ఈ సంఘటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

మరో సంఘటనలో మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్ జిల్లాలో ఈ రోజు ఉదయం తెల్లవారుజామున వేగంగా ప్రయాణిస్తున్న ట్రక్కు బోల్తా పడటంతో నలుగురు కార్మికులు మరణించగా 13 మంది గాయపడ్డారు. పిషోర్ ఘాట్ సమీపంలో చెరకుతో నిండిన ట్రక్కు కన్నడ్ నుండి పిషోర్‌కు వెళుతుండగా ఈ సంఘటన జరిగిందని పోలీసులు తెలిపారు.

==============================

దేశీయ పరిశ్రమను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నీటి శుద్ధి కోసం చైనా, జపాన్ నుండి దిగుమతి చేసుకుంటున్న రసాయనంపై భారత్ 5 సంవత్సరాల పాటు టన్నుకు 986 అమెరికా డాలర్ల వరకు యాంటీ-డంపింగ్ సుంకాన్ని విధించింది. 'ట్రైక్లోరో ఐసోసైనూరిక్ యాసిడ్'పై సుంకాన్ని విధించాలని వాణిజ్య మంత్రిత్వ శాఖ దర్యాప్తు విభాగం అయిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమెడీస్ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈరోజు ఒక ప్రకటనలో పేర్కొంది.

==============================

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈరోజు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 74,332 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై... చివరికి 217 పాయింట్ల నష్టంతో 74,115 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 77.55 పాయింట్ల నష్టంతో 22,475 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 38 క్షీణించి 87.33గా ఉంది.

==============================

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో బాగంగా ముంబైలోని బ్రబోర్న్ స్టేడియం వేదికగా గుజరాత్ జెయింట్స్ ముంబై ఇండియన్స్ మధ్య తొలి ప్లే ఆఫ్ మ్యాచ్ ప్రారంభమయ్యింది. తొలుత బాటింగ్ చేస్తున్న ముంబై మహిళా జట్టు 8 ఓవర్లు పూర్త్యే సరికి రెండు వికెట్లు నష్టపోయి 50 పరుగులు చేసింది. కాగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో పాటు ముంబై, గుజరాత్ రెండూ ఇప్పటికే ప్లేఆఫ్స్ కు చేరుకున్నాయి.

==============================

రాబోయే 3-4 రోజుల్లో వాయువ్య భారతదేశంలో గరిష్ట ఉష్ణోగ్రతలు మూడు నుండి నాలుగు డిగ్రీల సెల్సియస్ వరకు క్రమంగా పెరుగుతాయని భారత వాతావరణ శాఖ IMD తెలిపింది.

==============================
==============================